అజ్ఞాతంగా
అతనివెంటపడుతున్న
ఆ అమ్మాయిని
అతను
గుర్తుపట్టగలిగాడా?

ముచ్చర్లరజనీ
శకుంతల
కథ

# బస్‌స్టాప్‌అమ్మాయి

ఆఫీస్ నుండి రాగానే విసుగ్గా కుర్చీలో కూలబడ్డాను. రమ్య కాఫీ కప్పు తీసుకుని వచ్చింది.

"కాఫీ తీసుకోండి" అంది.

నేను సంతృప్తిగా చూసాను రమ్యవైపు. తెల్లని చీరలో ముస్తాబైవుంది. రమ్య నాకు భార్యగా లభించటం నా అదృష్టం అని ఈ రెండు నెలల్లోనే తెలుసుకున్నాను. చదువుకున్నా అణకువగా ఉంటుంది. మగవాడికి అందమైన, అణకువగల భార్య దొరికితే అతనంత అదృష్టవంతులు ఎవరూ ఉండరేమో..

"ఏమిటండీ పరాకు" గోముగాలడిగింది పక్కనే కూర్చోని.

"ఏమీ లేదోయ్, నీ గురించే" చిలిపిగా బుగ్గమీద చిటికవేసి అన్నాను.

"ఊఁ! గొప్పే!" సుతారంగా నా చెయ్యి తీసేసి "అన్నట్లు మీకు ఉత్తరం వచ్చిందండీ!" అని లేచివెళ్ళి తెచ్చి అందించింది.

నేను కవరుమీద దస్తూరి చూసి గుర్తుపట్టలేకపోయాను. సాధారణంగా నాకు నాన్నగారి దగ్గరినుండి తప్ప ఎవరిదగ్గర నుండీ లెటర్స్ రావు.

విసుగ్గా టేబిల్‌మీద పడేశాను. నిజానికి నాకు లెటర్స్ వ్రాయడమన్నా, చదవడమన్నా పరమబోర్.

"ఏమండీ! నేను అన్నం వండుతూ ఉంటాను. మీరు కూర తరిగి ఇస్తారుట" వంటింట్లో నుంచి రమ్య అరిచింది.

రమ్య కాపురానికి వచ్చిన దగ్గిర నుండీ నా జీవితం నిత్యకళ్యాణం, పచ్చతోరణంలా ఉంది. 'సంసారం' ఇంత స్వీట్‌గా ఉంటుం




దని తెలిస్తే ఇరవై ఎనిమిదేళ్ళు ఆగేవాణ్నేకాను.

కొత్త కాపురంలో ఎన్నో అనుభూతులు. రమ్య అన్నం వండుతూంటే నేను కూరతరగడం, తను బట్టలు ఉతుకుతూంటే నేను ఆరవెయ్యడం— ఇద్దరం ఒకే కంచంలో తినడం. ! చాలా హేపీగా ఉన్నాన్నేను.

అయిందా. వస్తున్నారా?''

నేను ముఖం కడుక్కొని లాల్చీ వేసుకు న్నాను. చేతికున్న వాచీతీసి టేబిల్‌మీద పెడుతూంటే ఉత్తరం కనపించింది.

"ఎవరో చూద్దాం!" అనుకుంటూ కవరు చింపాను. లోపల పింక్ కలర్ పేపర్ మీద ముత్యాల్లాంటి అక్షరాలు.

శ్రీ వరుణ్ గార్కి,

నమస్తే, నేనెవరో మీకు తెలీదు. దయచే సి కోపం తెచ్చుకోకండీ. మీ పేరు, మీ ఎడ్రస్ ఇస్తూ ఓ పత్రిక్కి కథ పంపాను. అది ప్రచురణకు స్వీకరిస్తే మీ ఇంటికి మీ పేరుమీద కవరు వస్తుంది. అంటే మీ పేరుమీద పత్రికలో కథ అచ్చవుతుంది అన్నమాట.

నేనెవరో తరువాత చెపుతాను.

ఇప్పటికి ఇంతే సంగతులు.

అన్నట్లు చిన్న క్లూ ఇస్తాను. నేను మిమ్మల్ని రోజూ చూస్తుంటాను. మీరూ నన్ను చూస్తుంటారు. "ఎలా అంటే..." బస్‌స్టా ప్‌లో మీరు ఎక్కే బస్‌స్టాప్‌లోనే నేనూ ఎక్కేది. ఇంతకంటే వివరాలు ఇప్పుడే ఏం చెప్పలేను.

ఇట్లు

బస్‌స్టాప్ అమ్మాయి

ఉత్తరం చదివిన నేను ఆశ్చర్యంతో తలమునకలయ్యాను. అసలా అమ్మాయి ఎవరు. తన పేరుమీద కథ రాయడం ఏమిటి! వగైరా ప్రశ్నలన్నీ నా బుర్రలో చోటుచేసుకున్నాయి.

వాళ్ళింట్లో రాస్తున్నట్లు తెలిస్తే తిడుతా రని నా పేరు ఇచ్చిందా! అయినా అదేమి పరదా! 'బస్‌స్టాప్ అమ్మాయి 'ఎవరో' చిత్రమైన అమ్మాయిలా ఉందే! ఒక్కసారి ఆలోచించాను. రోజా హిమాయత్‌నగర్ దగ్గర ఎవరు నాతోపాటు స్టాప్‌లో నిలబడతా రా అని. అబ్బే! చాలామంది ఉంటారు. వాళ్ళల్లో తనకి ఈ లెటర్ రాసిన అమ్మాయి ని ఎలా గుర్తుపట్టడం— ఆలోచిస్తున్న నాకు రమ్య పిలుపు మళ్ళీ వినపడింది.

"ఆ! వస్తున్నా!" అని ఆ లెటర్‌ని నా షర్ట్ జేబులో పెట్టేసుకున్నాను. నాకెందు కో రమ్యకి ఈ విషయం చెప్పాలనిపించలేదు బహుశా 'మగబుద్ధి' అయిఉండవచ్చుననుకుంటా!

రమ్య చెబుతున్న కబుర్లు వింటూనే బస్‌స్టాప్ అమ్మాయి గురించి ఆలోచిస్తున్నా ను. ముక్తసరిగానే గడిపాను ఆ రోజంతా.

మరో వారం రోజులకి పత్రికలో నా పేరుమీద ఓ కథ అచ్చయింది. కాంప్లిమెంట రీ కాపీ ఇంటికి వచ్చింది.

"అదేవిటండీ! మీరు కథలు రాస్తారా! చెప్పవేలేదేం పెద్ద! మీరు వ్రాయచ్చుగానీ, నేను రాస్తే తప్పా! మరి నన్ను రాయొద్దని మన పెళ్ళిరోజే ఎందుకు చెప్పారు" రమ్య మొదటిసారిగా విరుచుకుపడింది నామీద.

నిజమే మరి. నిజానికి కథలు రాసే వాళ్ళంటే నాకెందుకో ఇష్టం ఉండదు. వాళ్ళు ఏవో ఆదర్శంగా రాయడమే తప్ప ఆచరణలో ఏ ఒక్కటీ పెట్టరు. అదీకాక కథలు రాసే ఆడవాళ్ళంటే నాకు కాస్తంత అసహ్యం కూడానూ. పత్రికల వాళ్ళకీ, రచయితలతో కరస్పాండెంటు చేస్తారు. నాక పలు వచ్చుదు. పైగా అభిమానులమంటూ లెటర్స్ రాస్తూంటారు కొంతమంది. ఇవన్నీ

నాకసలు ఇష్టం ఉండదు.

'కథలు రాసే వాళ్ళంటే నాకిష్టం ఉండదు' అని. రమ్యకే ఎందుకు చెప్పానంటే పెళ్ళి మండపంలోనే తెలిసింది నాకు రమ్య కథ వ్రాస్తుందని, ఇక ఆ టైమ్‌లో పెళ్ళి కాదనలేను. పైగా అందమైన రమ్యని జారవిడుచుకోదలుచుకోలేదు. అందుకే మొదటి రాత్రే చెప్పేసాను. 'కథల విషయం ఎత్తకు, నాకు రాసే వాళ్ళంటే అసహ్యం!' అని కాసేపు బిక్కమొహం వేసినా రమ్య 'ఊ' అంది. పైగా ఇంతవరకూ కథ' మాటకూడా ఎత్తలేదు.

పాపం! రమ్య! నమ్మేసినట్లుంది. మళ్ళీ నన్నేం ప్రశ్నించలేదు. "అలాగా" అని మాత్రం అని ఊరుకుంది.

ఇదిగో ఇప్పుడు నా పేరు మీద కథ పడేసరికి రమ్యకి కోపం వచ్చింది.

"ఏమిటండీ! మాట్లాడరూ" రమ్య కుతూహలంగా అడిగింది.

"అదా! ఈ కథ నేను రాయలేదు. ఆఫీస్‌లో నా ఫ్రెండ్ రాసాడు. వాడిపేరు మీద పంపితే ఎన్ని రోజులకీ పడటం లేదని నా పేరుమీద పంపాడు. అంతే..." అప్పటికి అబద్ధం ఆడేసాను. ఎందుకో '[illegible] అమ్మాయి' పని ఇది అని చెప్పాలనిపించలేదు అప్పుడుకూడా.

మరో లెటర్ వచ్చింది.

రవి గార్కి,

మీ పేరుతో అచ్చయిన నా "తీయని ఓటమి" కథ చదివేఉంటారు. ఎలా ఉంది? మీరేమీ గొడవచెయ్యకుండా ఉన్నందుకు థాంక్స్. పారితోషికం మీ పేరుమీదనే పంపిస్తాడు. మీ దగ్గరే ఉంచండి. అవసరం అనుకున్నప్పుడు వడ్డీతో సహా వసూలుచేస్తాము. ఏమీ ఊరుకోము.

నిజానికి నా పేరుమీదనే కథల్ని పంపొచ్చు. కానీ మా ఇంట్లో తెలిస్తే ఒప్పుకోరు. కథలు రాయడం ఓ నేరంగా భావిస్తారు.



శిక్ష!

లాయర్‌వి! గాబరాగా అడిగాడు హంతకుడు "శిక్ష తగ్గేలా చూడమంటే – ఉరిశిక్షపడేలా చూస్తానంటావే మయ్యా బాబూ..."

"అదంతేలే... నా ఫీజు అయినా పెరగాలి, నీ శిక్ష అయినా పెరగాలి..."

"ఆ....!"

–బంగారెడ్డి వెంకటరమణ (లక్కవరం)

అందుకే మంచివారయిన మిమ్మల్ని ఎన్నుకొన్నాను. మీ పేరుమీద అయినా నా కథ ప్రచురణ అయినందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఇంకా చాలా కథలు పంపాను. మరి పడతాయో, లేదో.

మీకు రచయితగా మంచి పేరు వస్తోందంటే నాలో ఎక్కడో కొంచం ఈర్ష్య మొదలవుతోంది.

ఇక ఉంటానూ.

బస్‌స్టాప్‌లో నేనెవరో కనుక్కోలేకపోతున్నారు కదూ! మీ దొంగచూపులు చూస్తూనే ఉన్నాను. ఉంటామని. బై.

బస్‌స్టాప్ అమ్మాయి

ఉత్తరం పూర్తిగా చదివిన నాకు ఆ అమ్మాయి ఎవరో అర్జంటుగా తెలుసుకోవాలనిపించింది. కానీ 'ఎలాగా!' అనేదో అర్థంకానీ ఫజిల్‌లా అయింది. తను ఎక్కే బస్‌స్టాప్‌లో సుమారు ఇరవైమంది ఆడవాళ్ళు ఉంటారు. ఎవరో ఎలా తెలుస్తుంది! ఆలోచించసాగాను.

"గురూ! నువ్వేనా సి. వరుణ్ అంటే, పత్రికలో చూసాను. కథ చాలా బావుంది. పార్టీ ఇవ్వు గురూ!" ఆఫీస్‌లో అందరూ చుట్టుముట్టారు.

నేను కాదని ఎలాగో దబాయించి పారేసాను. కానీ ఆ అమ్మాయిని త్వరగా కనుక్కోవాలని నాకెంతో ఆత్రంగా ఉంది.

మర్నాడు బస్‌స్టాప్‌కి కాస్త త్వరగా వెళ్ళి నిలబడ్డాను. నా ఉద్దేశ్యంలో ఎవరైనా కాలేజీ అమ్మాయి ఏడిపిస్తుందేమో అనుకున్నాను. రోజూ నా ఆఫీస్ టైమ్‌కే నలుగురు కాలేజీ అమ్మాయిలు బస్‌స్టాప్‌కి వస్తూంటారు. వాళ్ళలో ఎవరైనానేమో! కానీ ఆ ఎవరో ఎలా కనుక్కోవడం? అర్థం కాని ప్రశ్నగా మిగిలింది నాలో.

నలుగుర్నివైపు చూస్తున్నాను. ఎవరైనా నావైపు పట్టిపట్టి చూస్తున్నారేమోనని. చూస్తే గనుక వాళ్ళే ఆ బస్‌స్టాప్ అమ్మాయి అని నా ఉద్దేశ్యం. ఊహూ! వాళ్ళ గొడవలో వాళ్ళున్నారు. నన్నెవరూ పట్టించుకోలేదు. నాలో ఆత్రుత పెరుగుతోంది రానురాను.

ఏమిటండీ! మీరు ఈ మధ్య రోజ కంటే ముందుగానే వెళ్ళిపోతున్నారు. బస్ అందటం లేదా! రమ్య అడిగేసింది ఓ రోజు నన్ను.

"అవును రమ్య!" అనేసాను. ఈ ఆడవాళ్ళు బలే అమాయకులు. అప్పుడప్పుడు పప్పులో కాలేస్తుంటారు. వాళ్ళడిగిన ప్రశ్నలోనే సమాధానం కలిపేస్తుంటారు. అలా అయితే హాయి మగవాళ్ళకి.

"అంతేకాదు. ఈ మధ్య పరాగ్గాకూడా ఉంటున్నారు. అలాయితే నేను మా పుట్టింటికి పోతానంతే—" నసుగుతూ అంది రమ్య.

"ఆ! ఆ! వద్దులే. నిన్ను విడిచి ఉండలేను" అనేసాను.

రమ్య సంతృప్తిగా నవ్వింది.

నాలో రానురాను ఆ అమ్మాయిని చూడాలి అనే కుతూహలం పెరిగిపోతోంది. ఒక నిజం కూడా తెలిసింది. అప్పటివరకూ రచయిత, రచయిత్రులంటే నాలో ఉన్న అహస్యం తుడిచిపెట్టుకు పోయింది. కథ

పత్రికలో వచ్చిన దగ్గర నుండి తెలుసుకున్న వాళ్ళందరూ 'కంగ్రాట్స్' చెప్పడం, 'హలో ! రచయిత గారూ!' అని పలకరించడం, తనతో ప్రత్యేకంగా మాట్లాడాలని తపిస్తున్న కొంతమందిని చూసాక ఎంతో గర్వంగా అనిపిస్తోంది. తననొక గొప్ప వ్యక్తిగా చూడ్డం ఎంతో థ్రిల్‌గా ఉంది. అందరికీ ఈ అవకాశం రమ్మన్నా రాదు. రచయితవి కాకపోయినా ఆ అమ్మాయి పుణ్యమా అని ఇంతమందిలో ఓ ప్రత్యేకత అంటూ ఏర్పడింది.

అంతేకాదు పత్రికల నుండి వచ్చే పారితోషికాలు ఏదో ఒక అవసరానికి సరిపో తున్నాయి. 'ఆ అమ్మాయి ఎప్పటికైనా కలసి అడిగితే...' అని అనిపించినా అంతగా పట్టించుకోలేదు నేను. "అప్పుడే చూద్దాం" అనుకున్నాను. మొత్తానికి రచయితని కాని నన్ను అందరూ 'రచయిత' అనడం మొద లుపెట్టారు. నాకు తెలియని 'బస్‌స్టాప్ అమ్మాయికి' మనసులోనే కృతజ్ఞతలు చెప్పు కున్నాను.

"ఏమండీ! మీ పేరు ఇలా చూసుకుం టూంటే నాకెంతో ఆనందంగా ఉందండీ! నేనూ రాస్తానండీ? కావాలంటే... మీ పేరు పెట్టే.. ఆఖరి మాట కాస్త భయంగా అంది.

నేనూ ఆలోచించాను. గమనిస్తే అందు లో తప్పులేదనిపించింది. కొందరికి రాయడ ం అలవాటు, మరి కొందరికి చదవటం అలవాటు, మరి కొందరికి సిగరెట్లు అలవా టు. మరొకరికి మందుకొట్టడం అలవాటు. ఎవరి అలవాట్లు వాళ్ళవి. ఇందులో తను రమ్యను బలవంతాన కంట్రోల్‌లో ఉంచడ ం అన్యాయమేమో! ఎవరికి వచ్చిన ఆర్ట్‌ని వాళ్ళు వృద్ధి చేసుకోవాలని ఆశపడతారు. అందరికీ రాయాలని ఉన్నా రాయగల వాళ్ళెందరు! అందరికీ ఆ ఆర్ట్ రమ్మన్నా రాదు. అసలు తను బస్ స్టాప్ అమ్మాయి ఎవరో తెలియకపోయినా ఏమీ అనకుండా



## రాజుల భోగాలు

*సౌదీ అరేబియా ప్రపంచంలోని ధనిక దేశాలలో అగ్రగామి! ఇక ఆ దేశాన్నేలే రాజుగారి సుఖాల గురించి వేరే చెప్పాలా? 1932నుంచి 1953వరకూ ఆ దేశానికి రాజైన అబ్దుల్ అజీజ్ సౌద్ గారికి 300మంది భార్యలుండేవారట! ప్రస్తుతం రాజసౌధంలో ఐదువేలమంది యువరాజులు, అదే సంఖ్యలో యువరాణులు ఉన్నారట! మరి రాజులంటే మజాకానా!?*

*—జూపిటర్*

ఊరుకున్నాడు. తన భార్య రాస్తే మాత్రం తనకేం? తనకి బుద్ధిలేదు. పాపం! రమ్య! అనిపించింది ఆ క్షణంలో.

"ఏమండోయ్! వరుణ్‌గారూ! రచయితగా వెలిగిపోతున్నారు. కనీసం 'థాంక్స్'కూడా చెప్పటం లేదు తమరు. అన్యాయం.

మీకు నేనెవరో అతి త్వరలో చెప్పేయ్యాలని నిర్ణయించుకున్నాను. సరేనా!

బస్‌స్టాప్ అమ్మాయి.

నాకు ఏడుపు వచ్చినంత పనయ్యింది. కాలేజీలో, యూనివర్శిటీలోనూ చదివాడు గానీ ఏ అమ్మాయి చేత ఏడిపింపబడలేదు. ఏడిపించటం తప్ప. ఇన్నాళ్ళకి ఈ అమ్మాయి దొరికింది. థ్రిల్లింగ్ భరాయించలేకపోతున్నాను.

ఆలోజా,

"ఇంటికి త్వరగా వచ్చేసాను. మేనేజర్‌కి యాక్సిడెంట్ అవటంవలన ఆఫీసంతా గొడవ గొడవగా ఉంది. ఎక్కడి వాళ్ళక్కడ చల్లగా జారుకున్నారు. నేనుకూడా ఇంటికి బయలుదేరాను రమ్యతో హాయిగా గడపొచ్చు

అనుకోకుండా తొందరగా రావడంతో రమ్యకూడా చాలా హేపీ అయింది.

"ఉండండి...! మీకిష్టమైన పకోడీలు వేడివేడిగా వేసి ఇస్తాను" అంటూ వంటింట్లో దూరింది.

"పకోడీలు ఎర్రగా వేయించు" హాల్లో నుండే అన్నాను.

"అలాగే— పది నిముషాల్లో!" రమ్య స్వీట్‌గా చెప్పింది. మరోసారి నా కథ పడిన పత్రిక తృప్తిగా తిరగేస్తుంటే పోస్ట్' అన్నకేకకి వెళ్ళి ఉత్తరం తీసాను.

రమ్యకి రాసేదెవరు? మామగారు రాసినా పైన తనపేరే వ్రాస్తారు. ఆమెకి రాసేదెవరు! క్యూరియాసిటీగా విప్పాను.

"అక్కా!

నువ్వూ, బావా కులాసా అని తలుస్తాను. ఇక్కడ మేం అందరం క్షేమం. నీ కథలు బావగారి పేరుమీద పడుతున్నాయి. చూస్తున్నాను. నువ్వు చెప్పినట్లే 'బస్‌స్టాప్ అమ్మాయి' పేరుమీద బావగారి ఆఫీస్‌కి లెటర్స్‌ని రాస్తున్నాను. ఇప్పటికీ బావగారు 'నీ ఐడియా ప్రకారమే' ఉండి ఉంటారు. పాపం! ఇక బస్‌స్టాప్ అమ్మాయిని నేనే అని చెప్పెయ్యవే. అది 'నీ ఐడియా' అనే చెప్పు. ఏం చెపుతావా? లేక నన్ను కథలు వ్రాయడానికి పర్మిషన్ ఇచ్చేవరకు నన్ను లెటర్స్ వ్రాస్తూనే ఉండమంటావా! నీ కథ "వెలుతురు వెనుక' కథ బావుంది. ఈసారి కథలో "రాజశేఖర్" పేరు పెట్టు. నాకు చాలా ఇష్టం. ఉంటామరి

నీ చెల్లి
నేత్ర
ఉరఫ్ (బ.స్టా. అమ్మాయి)

నా బుర్ర గిర్రున తిరిగింది.

అమ్మ శ్రీమతీ! ఎంత ఉపాయం. ఉత్తరం అలాగే పట్టుకొని వంటింట్లోకి నడిచాను రమ్య చెవులు మెలెయ్యటానికి.

*